# ప్రజల ప్రాణ భద్రతే ప్రథమ కర్తవ్యం

## జిల్లా కొత్త డిటిఓగా బాధ్యతలు చేపట్టిన జివి.శివారెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 04– నంద్యాల జిల్లా రవాణా శాఖ కొత్త డిటిఓగా జివి. శివారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ ? "ప్రజల ప్రాణ భద్రతే ప్రథమ కర్తవ్యం. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి" అని సూచించారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతకు సంబంధించిన కఠిన చర్యలు తీసుకుంటామని, పౌరులలో నియమ నిబంధనలపై కట్టుదిట్టమైన అవగాహన కల్పిస్తామని డిటిఓ జివి. శివారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

## చాగలమర్రి తెలుగు పండిట్ వి. లక్ష్మయ్యకు ఘనత..!



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 04–చాగలమర్రి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా ప్రతిభ చూపుతున్న వి. లక్ష్మయ్య రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయ్యారు. ఈనెల 5న శుక్రవారం అమరావతిలో జరుగనున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆయనకు అవార్డుఅందజేయబడనుందిఅనిచాగలమర్రిమండలవిద్యాశాఖ అధికారులు అనురాధ, న్యామతుల్లా తెలిపారు. ఈ ఘనతపై మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పూరం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మాట్లాడుతూ, నేటితరం విద్యార్థులను ఆదర్శవంతమైన పౌరులుగా తీర్చిదిద్దడం గురువులపై ఉన్న బృహత్ బాధ్యత అని, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన వి. లక్ష్మయ్యకు సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# దివ్యాంగులకు పునరుజ్జీవనం

## ఎన్.ఎం.డి. ఫిరోజ్ చక్రాల కుర్చీ అందజేత



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 04–: తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల 25వవార్డులోనివసించే దివ్యాంగురాలు ప్రభావతికి ఫిరోజ్ చేతుల మీదుగా చక్రాల కుర్చీ అందజేయడం జరిగింది. ఫిరోజ్ ఈ సందర్భంగా ఆమెకు పెన్షన్ మంజూరు అయ్యేలాసాయంచేస్తామనిహామీఇచ్చారు. ఈ కార్యక్రమంలోనంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎవిఆర్ ప్రసాద్, పట్టణ అధ్యక్షురాలు విజయ్ గౌరీ, నంద్యాల ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాకా శివశంకర్ యాదవ్, పార్టీ నేతలు ఇమ్మడి రామకృష్ణుడు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.


# రాగయుక్తంగా పద్యాలు ఆలపించిన బాలలు

## ఆకట్టుకునే హావభావాలతో ఆంగ్ల రైమ్స్ చెప్పిన చిన్నారులు



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 04–నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న "మాతృభూమికి కళార్చన" పోటీల్లో శుక్రవారం జూనియర్, సబ్ జూనియర్ విభాగాలలో పద్య పఠనం, నర్సరీ నుండి యూకేజీ వరకూ చిన్నారులకు ఆంగ్ల రైమ్స్ పోటీలు ఘనంగా నిర్వహించారు. పద్య పఠనంలో 110 మంది బాలలు తమ రాగయుక్త కంఠంతో పద్యాలను ఆలపించి ప్రేక్షకులను అలరించగా, 40 మంది చిన్నారులు ఆకట్టుకునే హావభావాలతో ఆంగ్ల రైమ్స్ చెప్పి చప్పట్ల వర్షం కురిపించారు. న్యాయనిర్ణేతలుగా సుజాత, చంద్రహాస రెడ్డి, గోపాలకృష్ణ, కమలాకర్, నీలకంఠమాచారి, ప్రసాద్‌లు వ్యవహరించారు. పోటీలను నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, ఉపాధ్యక్షులు పోసిన సుబ్బారావు, కార్యదర్శి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. రాబోయే పోటీలు: శుక్రవారం ? తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో చక్కటి చేతివ్రాత పోటీలు (సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలు). శనివారం ? శాస్త్రీయ, జానపద నృత్య పోటీలు. ఆదివారం ? ఆధునిక, దేశభక్తి నృత్య పోటీలు సోలో, బృంద విభాగాల్లో పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు .

# కాణిపాకం వార్షిక బ్రహ్మోత్సవాల్లో మార్కెట్ ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణ??



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 04–కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో మార్కెట్ ప్రసాద్ పాల్గొన్నారు. విశేషంగా వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి దివ్య ప్రసాదాన్ని ఆలయ వాతావరణంలో ఆధ్యాత్మిక ఉత్సాహంతో స్వీకరిం చారు.?? స్వామివారి సాన్నిధ్యం భక్తుల హృదయాలలో భక్తి తరంగాలను ఉప్పొంగించగా, దేవస్థానం నిర్వహణ లో అన్ని ఏర్పాట్లు సక్రమ ంగా జరిగా యి.?" ఏకదంతుడు ఏలిన నక్షత్రం ? ప్రమాణ మూర్తిం శిరసా నమామి" అన్న భావాన్ని ప్రతిబింబిస్తూ, ఈ బ్రహ్మోత్సవాలు సాగాయి .

# పబ్లిక్ టాయిలెట్లు, హోటల్స్ పర్యవేక్షణ




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 04–గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, పట్టణంలోని ఓల్డ్ టౌన్ ప్రాంతంలో శానిటరీ ఇన్స్పెక్టర్లతో కలిసి పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ, శుభ్రత మరియు హోటల్స్ నిబంధనల పై సమగ్ర పరిశీలన చేపట్టారు. కమిషనర్ శేషన్న పర్యవేక్షణలో, పబ్లిక్ సౌకర్యాల పరిశుభ్రత, సరిగా నిర్వహణ, హోటల్స్ లో హైజీన్ ప్రమాణాలు పాటించబడుతున్నాయో లేదో బాగా తనిఖీ చేయబడ్డాయి. ఈ సందర్భంలో ఆవశ్యక సవరణలు, సూచనలు ప్రాధాన్యతా క్రమంలో ఇవ్వబడ్డాయి. కమిషనర్ శేషన్న, పట్టణ వాసులు ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించడానికి సరైన సౌకర్యాలు అందించడమే మున్సిపల్ యొక్క ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు ఉన్నారు.

# "నంద్యాల మున్సిపల్‌లో ప్లాస్టిక్ యుద్ధం

## మర్చంట్ అసోసియేషన్‌తో కీలక సమావేశం!"




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 04– గురువారం నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో మర్చంట్ అసోసియేషన్ సభ్యులతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ముఖ్య సమావేశం నిర్వహించబడింది. సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అధ్యక్షతన నిర్వహించి, పర్యావరణ రక్షణ, వ్యర్థాల తగ్గింపు, స్థానిక వ్యాపారులకు మార్గదర్శకత్వం వంటి అంశాలపై చర్చలు జరిపారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు కఠిన చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. వ్యాపార సంఘం సభ్యులు కూడా ఈ ఉద్యమంలో పూర్తి సహకారం చూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపరైజర్ మురళీధర్. లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలుఎస్.టి.యు ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ప్యాపిలి :–స్థానిక బీసీ కాలనీ పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ప్యాపిలి మండల విద్యాధికారులు మహేశ్వర్ రెడ్డి మరియు వెంకటేష్ నాయక్ లతో పాటు ఎస్ టి యు స్టేట్ కౌన్సిలర్ వెంకట్ నాయక్ హాజరయ్యారు. సభాధ్యక్షులుగా చంద్రమౌళి వ్యవహరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ దినోత్సవం నేపద్యము మరియు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను స్మరించుకున్నారు. సమాజంలో అన్ని వృత్తులలోకెల్లా ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అటువంటి ఉపాధ్యాయ వృత్తి స్వీకరించిన ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేసి తమ పాఠశాల అభివృద్ధికి తమ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఎస్టియు ప్యాపిలి మండల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు ప్యాపిలి మండల శాఖ తరపున ఇటీవల ప్యాపిలి మండలానికి పదోన్నతి మీద వచ్చిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉన్నత పాఠశాలలోనీ స్కూల్ అసిస్టెంట్లను మరియు ఎస్టియు సంఘానికి ఎనలేని సేవలు చేసిన సీనియర్ నాయకులను గుర్తించి వారి సేవలను కొనియాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా ఎస్ టి యు ప్యాపిలి మండల శాఖ తరపున సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికైన హరినాథ్ రెడ్డి గారిని ఎస్టియు ప్యాపిలి మండల శాఖ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. తదనంతరం 2025 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన విజయ్ కుమార్ రెడ్డి మరియు మనోజ్ కుమార్ లను కూడా ఎస్టియు సంఘం తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్ వెంకట్ నాయక్,ఎస్టియు జిల్లా ఉపాధ్యయవాణి కన్వీనర్ చిన్నపరెడ్డి, మండల అధ్యక్షులు హాజీ మస్తాన్ వలి, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, యస్.టి.యు కార్యవర్గ సభ్యులు పవిత్రన్ రావు, జి. మద్దిలేటి,బి వై మద్దిలేటి,వెంకటేశ్వర్లు, దేవేంద్ర రెడ్డి తిరుమలేశ్, ఇందిరమ్మ, ఇబ్రహీం, మరియు సన్మాన గ్రహీతలు మహేశ్వర రెడ్డి,వెంకటేష్,నాయక్,అరుణకుమారి, వెంకట రమణ, వెంకట సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చక్రి నాయక్, రమేష్ బాబు, సాంబశివుడు, సుధాకర్, అశోక్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, వెంకటేశ్వర రావు, , పవిత్రన్ రావు, కృష్ణమూర్తి,మద్దిలేటి, పరమేశ్ , హరినాథ్ రెడ్డి , విజయ్ కుమార్ రెడ్డి, మనోజ్ కుమార్ లు ఉపాధ్యాయులు మదన గోపాల్, మహబూబ్ బాషా, శివ, వెంకటేశ్వరమ్మ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారునికి సౌకర్యంగా ఉండేలా డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థను రూపొందించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, సెప్టెంబర్ 04 . కర్నూలు ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థను వినియోగదారునికి సౌకర్యంగా ఉండేలా రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రిపుల్ ఐటీ డిఎం ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ కు సంబంధించిన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం ప్రొఫెసర్లు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు.. ప్రదర్శనను పరిశీలించి, త్వరలోనే పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను రూపొందించాలని కలెక్టర్ ట్రిపుల్ ఐటీ డిఎం అధికారులను ఆదేశించారు.. ఇన్ బిల్ట్ మైక్రోఫోన్, స్పీకర్ సౌకర్యం, తక్కువ శబ్దం కలిగిన ప్రొఫె ల్లర్లతో డ్రోన్ ను రూపొందించేలా ప్రయత్నం చేయాలని కలెక్టర్ సూచించారు.. అలాగే, సాధ్యమైతే డ్రోన్ పరిమాణాన్ని మరింత సన్నగా సమర్థవంతంగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తక్షణ వైద్య సదుపాయం అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఘటనా స్థలంలోనూ, ఆసుపత్రికి వెళ్తున్న సమయంలోను రోగుల పరిస్థితిని వైద్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి, వైద్య సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు.. ఈ వ్యవస్థ వైద్యులు, ఆసుపత్రుల మధ్య రియల్ టైం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పరుస్తుందన్నారు. అత్యవసర హెచ్చరికలు, గ్రీన్ ఛానల్ సమయంలో అంబులెన్స్ కు రూట్ క్లియర్ చేసేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థను రూపొందిస్తున్న ట్రిపుల్ ఐటీ డిఎం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ కె కృష్ణ నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రవికుమార్, రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిఫా అంజుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190